తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
20 జనవరి 2025
పేజీలు : 8



Follow :

# వెలుగు వెనుక .. అంతా చీకటి కోణం..

- ప్రజా ప్రభుత్వం లో నేనే రాజు.. నేనే మంత్రి అన్న రీతిలో అధికారులు..
- నిబంధనలు తుంగలోకి తొక్కి సొంత ఎజెండాతో ఎన్నిక నిర్వహించిన ఎపిఎం..
- డిసిఓ,మ్యాక్స్ నిబంధనలకు విరుద్ధంగా మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎన్నిక
- కొత్త బైలా ప్రకారం ఎన్నికలు నిర్వహించే నిబంధన ఉన్న.. పక్కన పెట్టిన ఏపిఎం
- గ్రామ సంఘాల మార్పు తరువాతే మండల సమైక్య మార్పు..
- ఎన్నిక చెల్లదని జిల్లా అధికారులకు తెలుసు.. అయినా అంతే?
- ఆరు నెలల నుండి జిల్లా అధికారుల నిర్లక్ష్యానికి నిండు నిదర్శనం
- జిల్లా అధికారుల కే సవాలు విసురుతున్న మండల అధికారిపై చర్యలేవి..




**మర్రిగూడ, జనవరి 19,( జనంసాక్షి)** నిబంధనలకు తుంగలో తొక్కి.. జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ సొంత ఎజెండాతో మర్రిగూడ మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎన్నిక... డిసిఓ, మ్యాక్స్ చట్టానికి విరుద్ధంగా ఎన్నిక నిర్వహించిన మర్రిగూడ ఏపిఎం, ఈ ఎన్నికను సవాల్ చేస్తూ మర్రిగూడ మహిళ సమైక్య అధ్యక్షురాలు నల్లగొండ జిల్లా డిఆర్ డివో కి ఫిర్యాదు చేసి ఆరు నెలలైనా ఇప్పటికి వరకు చర్యలు తీసుకోకపోవడం జిల్లా అధికారుల నిర్లక్ష్యానికి నిండు నిదర్శనం,2023 కొత్త బైలా ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి అధ్యక్ష ఎన్నికలు జరపాలని, ఒకవేళ మండల సమైక్య అధ్యక్షురాలు ఎన్నికని అనివార్యమైతే కొత్త బైలా ప్రకారం గ్రామ సంఘాల అధ్యక్షురాలను మార్చి కొత్తగా ఎన్నుకున్న తర్వాతనే మండల సమైక్య అధ్యక్షురాలను తొలగించి నూతన అధ్యక్షురాలను ఎన్నుకునే అధికారం గ్రామ సంఘాలకు ఉంటుందని కొత్తబైలా నిబంధనలు చెబుతున్నాయి,ఆరు నెలల క్రితమే ప్రతి మండల ఏపీఎం లకు కొత్తబైల నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు జరుగుతాయని రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఈ ప్రక్రియ మొదలవుతుందని ఏపీఎంలకు జిల్లా అధికారులు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

మర్రిగూడ మండల ఏపీఎం నిబంధనలు తుంగలో తొక్కి జిల్లా అధికారుల ఆదేశాలను బేకాతలు చేస్తూ ఏపీఎం సొంత ఎజెండా తో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు, మర్రిగూడ మండలంలో 41 గ్రామ సంఘాలు ఉండగా మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎన్నికలు నిర్వహించగా 29 మంది హాజరై 26 మంది తీర్మానానికి మద్దతు ఇచ్చారు, ఇందులో కూడా నాలుగు ఓట్లు చెల్లనివి ఉన్నట్లు సమాచారం, ఇది రాజకీయ కుట్ర నా లేక మరి ఏదైనా కక్ష సాధింపు చర్యన అర్థం కాని ప్రశ్న? గతంలో కూడా ఈ అధికారిపై ధాన్యం కొనుగోలు నిర్వహణపై అవినీతి జరిగిందని విమర్శలు వచ్చాయి, విబికే ను వేధించిన విషయంలో పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా కొంతమంది విషయం బయటకు వెళ్లకుండా సెటిల్ చేసినట్లు తెలుస్తుంది. ఆరు నెలల క్రితం జిల్లా అధికారులకు ఈ విషయంపై ఫిర్యాదు చేయగా అధికారులు నిర్లక్ష్యంగా ఆరు నెలల నుండి దర్యాప్తు చేయకుండా నిర్లక్ష్యం చేశారు, నల్లగొండ జిల్లా డిఆర్డిఓ శేఖర్ రెడ్డి దృష్టికి సమస్య వెళ్లగా వెంటనే కొత్త అధ్యక్షురాలు చెక్ పవర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, వెంటనే దీనిపై విచారణకు ఆదేశించినట్లు సమాచారం. జిల్లా అధికారులను వివరణ కోరగా నిబంధనలకు విరుద్ధంగా ఎన్నిక జరిగినట్లు డిసిఓ, మ్యాక్స్ నిబంధనల ప్రకారం ఎన్నిక జరగలేదని, కొత్తబైలా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా కేసారి ఎన్నికలు జరగనుండగా మర్రిగూడ మండలంలో దీనికి విరుద్ధంగా అధ్యక్షురాలు మార్పు జరిగిందని, ఒకవేళ మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎన్నిక అనివార్యమైతే మొదట గ్రామసంఘాల అధ్యక్షులను మార్చిన తర్వాతనే మండల సమైక్య అధ్యక్షురాలను మార్చాలని పాత పద్ధతిలోనే ఎన్నిక నిర్వహించారని ఎన్నిక చెల్లదని ఏపీఎం బాధ్యత రహితంగా వివరించారని అన్నారు.



# సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీఠ..

- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పాయం..

**బూర్గంపహాడ్ జనవరి 19 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలందించడమే ప్రభుత్వ లక్ష్యమని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రూ.16.75 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు పాయం తెలిపారు. రాష్ట్రంలో పేదవర్గాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కుటుంబంలో ఎవరైనా అనారోగ్యం పాలైతే మెరుగైన వైద్యం చేయించు కునేందుకు ఆర్థిక ఇబ్బంది ఉంటే ఆ కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంటే ఆర్థికసాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బాదం రమేష్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మందా నాగరాజు, భజన సతీష్, భజన ప్రసాద్, బెల్లంకొండ వాసుదేవరావు, రామారావు, ఇంగువ రమేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాల్లో గెలుపోటములు సహజం




- యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి..
- క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే ఏ రంగంలో నైనా విజయం ఖాయం
- విద్యా, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే నా లక్ష్యం
- మల్లేపల్లి మండి అండ్ రెస్టారెంట్ యాజమని అంజి, హన్మంతు శ్రీనివాస్ గౌడ్
- ఘనంగా ముగిసిన సంక్రాంతి వైపిఎల్ టోర్నమెంట్

**దేవరకొండ , జనవరి 19( జనంసాక్షి):** యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకిత భావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరు తుందని కొండమల్లేపల్లి మండి రెస్టారెంట్ యాజమని అంజి, హన్మంతు శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. దేవరకొండ పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా దేవరకొండ ఛాంపియన్ ప్రైమర్ లీగ్ ఆధ్వర్యంలో 10 రోజుల నుంచి దేవరకొండ కీ. శే. క్రికెట్ క్రీడాకారులు (ఎండీ. జావీద్, సాయిలు, జి.కిరణ్, ఎన్. అఖిల్, టి.కిరణ్, ఎం. ఐ. ప్రదీప్, జి. గోపి) జ్ఞాపకార్థం పట్టణం లోని జడ్పీహెచ్ఎస్ లో వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో అంజి మరియు, శ్రీనివాస్ గౌడ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ టోర్నమెంట్ లో 28 టీములు పాల్గొన్నాయి. మొదటి విజేతగా నేనావత్ కిషన్ నాయక్ టీం మొదటి విజేతగా ఒక లక్ష రూపాయలను, రన్నర్ ఆప్ విజేతగా హైదరాబాద్కు చెందిన జగ్గు ఏలేవన్ టీంకు 50వేల రూపాయలు గెలుపొందారు. టోర్నమెంట్ లో పాల్గొన్న మిగతా టీమ్ లకు ప్రోత్సాహక బహుమతులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మండి రెస్టారెంట్ అంజి, హన్మంతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యువతను విద్య, క్రీడా రంగాల్లో ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నానని యువకులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా యువతకు కావలసిన మెటీరియల్ ను అందిస్తానని హామీ ఇచ్చారు.



రాజకీయంగా, ఉద్యోగాలపరంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ టోర్నమెంట్ విజేతలకు లక్ష యాభై వేల రూపాయలు ప్రైజ్ మనీ మల్లేపల్లి మండి అండ్ రెస్టారెంట్ ఆంజనేయులు అందజేసారు. ఈ కార్యక్రమంలో హన్మంతు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ థౌఫిక్,ఇలియాస్, ప్రదీప్,అమర్ కుమార్, ఇమ్రాన్,నల్లగాసు విజయ్, చేరిపల్లి శ్రీనివాస్,నిర్వాహకులు అంజాద్ అలీ, డివి ప్రవీణ్, సద్దాం, ఖలీల్,, ఖాదర్, నల్లగాసు విజయ్ కుమార్, చిత్రం ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిట్యాల జనవరి 19 (జనంసాక్షి)**

చిట్యాలలోని సరస్వతి (సాయిభారతి) జూనియర్ కళాశాల 2008-2010 సీఈసీ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం చిట్యాలలోని సామలక్ష్మీ పాపిరెడ్డి గార్డెన్ లో జరిగింది. దాదాపు 15 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో నాటి మిత్రులంతా యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారికి చదువు చెప్పిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. నాటి గుర్తులను నెమరేసుకున్నారు. ఎక్కడ ఉన్నా ప్రతి రెండేళ్లకు ఒకసారి కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆటపాటలతో ఎంజాయ్ చేసి మళ్లీ కలుద్దామంటూ వీడ్కోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముందుండి ఏర్పాట్లు చేసిన మిత్రులను తోటి మిత్రులు అభినందించారు.

## ఎమ్మెల్యే బిఎల్ఆర్‌ను కలిసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**మాడ్గులపల్లి జనవరి 19 (జనంసాక్షి):**



మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-బిఎల్ఆర్ ను ఇటీవల అమెరికా నుండి స్వదేశానికి తిరిగి వచ్చిన మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కార్యకర్తలకు అందుబాటులో ఉండి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు తన సొంత నిధులతో శ్రీశ్రీనివాస కళ్యాణమస్తు, ఈశ్వర బంధం లాంటి అనేక సామాజిక కార్యక్రమాలను చేపడుతూ ప్రజలహృదయాలను చురగొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి-బిఎల్ఆర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా నిరాదరణకు గురైన తోపుచర్ల మంగాపురం రోడ్డు విస్తరణకు రూ.6 కోట్ల 10 లక్షలు నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు వ్యక్తిగతంగా తోపుచర్ల గ్రామ ప్రజలపక్షాన అయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పుచ్చకాయలవడం నుండి మాడ్గులపల్లివరకు మెటల్ రోడ్డు నిర్మాణానికిరూ. 3కోట్లు నిధులు మంజూరు ప్రకటన చేయడం పట్ల అయన హర్షం చేశారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి, తోపుచర్ల గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదగిరి, నాయకులు ఎరుకల వెంకన్న, ఆరూరి నరేష్, నన్నెబోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుల నియామకం



**రామన్నపేట, జనవరి 19 (జనంసాక్షి):**

రామన్నపేట మండల పరిధిలోని నిదానపల్లి, లక్ష్మాపురం, శోభనాద్రిపురం గ్రామాలలో శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి ఆధ్వర్యంలో కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మేడి శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు నల్ల స్వామి హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ను గ్రామ గ్రామాన బలోపేతం చేయడంలో భాగంగా గ్రామ కమిటీలు నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిదానపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా వర్కాల శ్రీనివాస్ మాదిగ, లక్ష్మాపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా చిత్రకంటి స్వామి మాదిగ, శోభనాద్రిపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎర్ర రాజకుమార్ మాదిగ లను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన..

**చింతపల్లి జనవరి 19 (జనంసాక్షి)**



చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సిసి రోడ్లలను శంకు స్థాపన చేస్తారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ బేగ్ తెలిపారు, గోడుకోండ్ల గ్రామంలోని ( వీటి నగర్) ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే దారిలో సీసీ రోడ్లను శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరవుతున్నారు కావున గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నారు.

## దొండపాడు గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**చింతలపాలెం (జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం,దొండపాడు గ్రామంలో శనివారం నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్బంగా గ్రామంలోని మెయిన్ రోడ్ సెంటర్ మరియు ఎన్టీఆర్ సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ నాయకులు, యువతీ యువకులు,ఎన్టీఆర్ అభిమానులు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ట్రిపుల్ రైడింగ్ పై వాహన చోదకులకు అవగాహన కల్పించారు.ట్రిపుల్ రైడింగ్ వల్ల జరిగే ప్రమాదాల గురించి వాహన చోదుకులకు వివరించారు. ట్రిపుల్ రైడింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. దీనిని కట్టడి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. యువత లక్ష్య సాధన వైపు గురి ఉండాలని అన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు, పాదచారులు నిబంధనలు పాటిస్తూ ముందకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కోదండరాంని కలిసిన చేకూరి గణేష్

**చిట్యాల జనవరి 19(జనం సాక్షి)**

హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్తున్న తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ముద్దసాని కోదండరాం చిట్యాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలో తక్షణమే అమలయ్యే విధంగా ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకురావాలని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై స్పందించి మాదిగ మాదిగ ఉపకులాల కు న్యాయం చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు. కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ నాయకులు ఏర్పుల రాకేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు మాచర్ల యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పూర్వ నాయకుల ఆత్మీయ సమ్మేళనం



**నేరేడుచర్ల,జనవరి 19 (జనంసాక్షి):**

భారతీయ జనతా పార్టీ పూర్వ నాయకుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో జరిగింది.ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ కోసం ఆనాడు 1980 నుండి పనిచేసిన నాయకులు, బిజెపి పార్టీ ఎదుగుదలకు, గెలుపుకు ఎంతో కృషి చేశారని వక్తలు అన్నారు. బిజెపి దేశంలో రెండు సీట్ల నుండి 303 సీట్లకు పెరిగిందంటే అంటే కార్యకర్తల కష్టం ఉందన్నారు. పార్టీ కోసం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీని వీడకుండా ఇప్పటికి కష్టపడుతున్నారని అన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఆత్మీయ సమ్మేళనం అంటే ఆప్యాయతగా అందరిని కలుపుకుపోవడమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతు గురువయ్య గౌడ్, అంబటి నాగేశ్వరరావు, నంద్యాల వెంకటరెడ్డి, కొప్పుల రాంరెడ్డి, దెనుమ కొండ రామరాజు, గంధం శావయ్య, పూర్ణచందర్ రావు, వెన్నం సురేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి చైర్మన్ గా చీదేటి వెంకటరెడ్డి ప్రమాణ స్వీకారం

**కనగల్లు. జనవరి 19 (జనంసాక్షి):**



ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం నూతన చైర్మన్గా ధర్వేశిపురం గ్రామపంచాయతీ లోను మంచిల్ల బావి గ్రామానికి చెందిన చీదేటి వెంకటరెడ్డి తో పాటు మరో 11 మంది ధర్మకర్తలు నేడు ఆలయం వద్ద ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆలయ ఈవో జయరామయ్య తెలిపారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనముల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు అవుతున్నట్లు ఈవో తెలిపారు.



## లెన్స్ వేర్ ఆప్టికల్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
లెన్స్ వేర్ ఆప్టికల్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యా నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లెన్స్ వేర్ ఆప్టికల్స్ షాప్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.పెద్ద పెద్ద నగరాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట పట్టణంలో మల్టీ బ్రాండెడ్ ఆప్టికల్స్ షాప్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు.మనిషికి కళ్ళు అత్యంత ప్రధానమని, కళ్లకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అనంతరం నిర్వాహకులు ఉప్పుల లింగయ్య, నిమ్మనగోటి శివసాయి మాట్లాడుతూ మల్టీ బ్రాండెడ్ ఆప్టికల్స్ తో లెన్స్ వేర్ ఆప్టికల్స్ ప్రారంభించినట్లు తెలిపారు. కంప్యూటరైజ్డ్ ఐ టెస్టింగ్ తో కంటి సమస్యలను గుర్తించి తగిన ఆప్టికల్స్ అందించడం జరుగుతుందన్నారు. అన్ని రకాల సన్ గ్లాసెస్ లభించనున్నట్లు తెలిపారు.ప్రారంభోత్సవ సందర్భంగా తాము అందించే ప్రత్యేక రాయితీలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతి కరుణాకర్,నిమ్మల వెంకన్న, ఫరూక్, కందిమల్ల మధుసూదన్, వీరబోయిన పోరమల్లు, గుండాల సందీప్, బోయినగణేష్,ఉప్పల గంగయ్య,వీరబోయినసతీష్తదితరులు పాల్గొన్నారు.



## లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ గా నునావత్ బాలాజీ నాయక్

### కో కన్వీనర్గా గుగులోత్ మోహన్ నాయక్ నియమకం

**టేకులపల్లి, జనవరి 19 (జనంసాక్షి):**
హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన లంబాడీ హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో లంబాడీ హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ గా నునావత్ బాలాజీ నాయక్, కో కన్వీనర్ గా గుగులోత్ మోహన్ నాయక్ లను నియమిస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతి హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తామని ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ కి, న్యాయవాది ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ,చదర్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్,జాతీయ రాష్ట్ర కమిటీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## టేకులపల్లిలో జరుగు డ్రైవర్ల జిల్లా మహాసభకు తరలి రండి : టి యు సి ఐ

టేకులపల్లి, జనవరి 19 (జనంసాక్షి):
టేకులపల్లి కేటిసిలో బాడీ లారీల యార్డులో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ (అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరపుల సుందర్ పాల్గొని మాట్లాడుతూ ఆటో మోటార్ జీబు క్యాబ్ టాటా మ్యాజిక్ డ్రైవర్ల కనీస వేతనాలు చట్టబద్ధహక్కుల కోసం ఈ జిల్లా ప్రథమ మహాసభ టేకులపల్లి సేవాలాల్ గుడివాడలో జరుగుతుంది. డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని,భవిష్యత్తు పోరాట కర్తవ్యాలని రూపొందించుకుంటకు ఈనెల 20న టేకులపల్లి లో జరుగు మహాసభకు కదలి రావాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీలో నాగభూషణం,అనిల్, శ్రీను, రాములు, నరేష్, వెంకటేష్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ పనులను పరిశీలించిన పిశాటి భీష్మారెడ్డి

**చిట్యాల జనవరి 19(జనంసాక్షి)**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం పిఎసిఎస్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఐఓసీ పెట్రోల్ బంక్ పనులను పరిశీలించిన వెలిమినేడు పిఎసిఎస్ మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి అనంతరము మాట్లాడుతూ వేలిమినేడు పిఎసిఎస్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఐఓసీ పెట్రోల్ బంక్ పనులే గత నాలుగు సంవత్సరాలుగా అర్ధాంతరంగా నిలిచిపోయాయి.కానీ ప్రస్తుతం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారం తిరిగి పనులను పూర్తి చేయాలని ఐఓసీ పెట్రోల్ బంక్ యాజమాన్యంతో వెలిమినేడు పిఎసిఎస్ పాలకవర్గ సభ్యులము కలిసి పెట్రోల్ బంక్ పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరాము పెట్రోల్ బంక్ కు కావలసిన పర్మిషన్లను నకిరేకల్ శాసనసభ్యులు చొరవతో ఆర్డీవో,ఎస్పీ,కలెక్టర్ అప్రూవల్ లు ఇవ్వడం జరిగింది. రైతులకు మెరుగైన సేవలు అందించుటకు పెట్రోల్ బంక్ అందుబాటులోకి తీసుకురావాలని సీఈవో రాజిరెడ్డికి ఐఓసీ పెట్రోల్ బంక్ యాజమాన్యంకు తగు సూచనలు చేయడం జరిగింది అని తెలిపారు.

## బీసీ రాజ్యాధికార సమితి నియోజకవర్గ కన్వీనర్ గా కర్ణకంటి కిరణ్ నియామకం

### నియామక పత్రాన్ని అందజేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి

**కొండమల్లేపల్లి, జనవరి 19 జనంసాక్షి :**
నల్లగొండ జిల్లా కేంద్రంలో బీసీ భవన్ లో ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ గా కర్ణకంటి కిరణ్ ను అధికారికంగా నియమించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు రాజ్యాంగపరంగా 42 శాతం పోటీ చేసే అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందని ఈ రిజర్వేషన్ల ద్వారా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే



బిసి అభ్యర్థులకు మా బీసీ రాజ్యాధికార సమితి నుండి పూర్తి సంపూర్ణ మద్దతు ద్వారా వాళ్లని గెలిపించుట కొరకు మా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. బిసిలంతా మేలుకొని స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విజయాల కొరకు ప్రజల్లోకి వచ్చి వారి విజయానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు, మల్లేష్ గౌడ్, పరమేష్, నక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సూర్యాపేటలో ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు





**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత 22 సంవత్సరాలుగా త్యాగరాజ ఆరాధనోత్సవాలను సుధా బ్యాంక్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రామాయణ పద కోకిల,సంగీత ఆచార్య డాక్టర్ ద్వారం లక్ష్మీ అన్నారు.జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన 22వ త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో ఆమె సన్మాన గ్రహీతగా పాల్గొని మాట్లాడారు.ఎక్కడో కర్ణాటక మద్రాసు ప్రాంతాల్లో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహించడం విశేషం కాదని,ఇక్కడ సూర్యాపేట పట్టణంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు.కర్ణాటక సంగీతానికి ఉన్న ప్రాముఖ్యతను ఇక్కడి ప్రజలకు తెలియ జెప్పేందుకు సుధా బ్యాంకు ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.నిజమైన సంగీతకారులు మాత్రమే ఇలాంటి త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను నిర్వహిస్తారని, అలాంటి సంగీత ఆరాధకులకు సూర్యాపేట పట్టణం వేదికగా మారిందన్నారు.ప్రపంచానికి గర్వకారణమైన త్యాగరాజును ఆరాధిస్తూ గత 22 సంవత్సరాలుగా త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్న సుధా బ్యాంకు సేవలను కొనియాడారు. పోపూరి పల్లవి బృందం ఆలపించిన శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి ఎంతగానో ఆకట్టుకుంది.మారుతి విద్యాసంస్థల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అనంతరం సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, ఎండి పెద్దిరెడ్డి గణేష్ స్వర సంగీతకారులు ద్వారం లక్ష్మిని ఘనంగా సన్మానించారు.అంతకు ముందు త్యాగరాజ చిత్రపటంతో సుధా బ్యాంకు నుంచి త్రివేణి ఫంక్షన్ హాల్ వరకు సాంప్రదాయ బద్ధంగా వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, బ్యాంకు వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల,బ్యాంక్ డైరెక్టర్లు బొనగిరి భాస్కర్, అనంతుల ప్రభాకర్, కామ్లేకర్ శంకర్ లాల్, డాక్టర్ మీలా సందీప్, ఏపూరు శ్రవణ్ కుమార్, కక్కిరేణి చంద్రశేఖర్, భనావత్ సుజాత, గండూరి శంకర్, తోట శ్యామ్ ప్రసాద్,గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**చిట్యాల జనవరి 19 (జనంసాక్షి)**




సంగారెడ్డిలో జనవరి 25, నుండి 28 వ తేదీ వరకు జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలు జరగనున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తెలిపారు. ఈ మేరకు వారు చిట్యాల లో ఆదివారం నాడు మహాసభల గోడ పత్రికలను పార్టీ మండల కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచకంగా ఈ నెల 25 న గొప్ప బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహాసభల లో మిగతా మూడు రోజుల పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆందోళన, పోరాటాలు రూపొందించ నున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు నర్సింహా, గుడిసె లక్ష్మినారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు పెర్కా శంకరయ్య, ఏళ్ల మారయ్య,పాలమాకుల అర్జున్ నర్సింహా , వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, జనవరి 19 (జనం సాక్షి):** విద్యుత్ రంగ కార్మికులు, రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర ప్రగతికి అందిస్తున్న సేవలకు వెలకట్టలేమని వారి సేవలను ఎంత కొనియాడినా తక్కువేనని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ఆదివారం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ముద్రించిన 2025 డైరీ, వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం అమలులో విద్యుత్ రంగం కార్మికుల యొక్క శ్రమ కీలకమైందని గుర్తు చేశారు. విద్యుత్తు ఉత్పత్తి పంపిణీ సక్రమంగా ఉంటేనే రాష్ట్ర ప్రగతి సక్రమంగా ఉంటుందని పేర్కొన్నారు. వరదలు వచ్చినా వర్షాలు వచ్చినా ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకుండా 24 గంటలు సేవలందిస్తున్న విద్యుత్ రంగా కార్మికులు నిజమైన ప్రజా సేవకులను స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఆర్టిజన్లను కన్వర్షన్ చేయటం, కార్మికులకు, బిల్ కలెక్టర్లకు ఉద్యోగ భద్రత కల్పించడం ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్ లోకి విద్యుత్తు రంగ ఉద్యోగులను కార్మికులను మార్పు చేయటం వంటి కీలకమైన సమస్యలపై కార్మికుల తరపున కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎన్ స్వామి, వి కుమారా చారి, గోవర్ధన్ బొల్లి వెంకటరాజు, చంద్రారెడ్డి వెంకటనారాయణ, ఎం ప్రసాద్, కే మధు, సుధాకర్, స్వప్న, వెంకటేశ్వరరావు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.






# సమాజ సేవే రోటరీ లక్ష్యం

**భద్రాచలం జనవరి 19 (జనం సాక్షి):** సమాజసేవే రోటరీ లక్ష్యం అని రోటరీ క్లబ్ అధ్యక్షుడు ధారా బాలాజీ అన్నారు. ఆదివారంభద్రాచలం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి సహకారంతో జగపతి అనే వ్యక్తికి రెండు కృత్రిమ కాళ్ళని (ఆర్టిఫిషియల్ లింబ్స్) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 23న కృత్రిమ కాళ్లు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, కాళ్లు కోల్పోయిన వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఈ శిబిరానికి వచ్చిన దివ్యాంగుల కాళ్ల కొలతలు తీసుకుని మార్చిలో వారికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నామిని అజీమ్, పాస్ట్ ప్రెసిడెంట్స్ యశోదరాంబాబు , వీరయ్య, సుధాకర్ రెడ్డి, మధు సూధన రావు ,రఫీ సభ్యులు బందు నరసింహారావు, వెంకటస్వామి, శ్రీనివాసరెడ్డి శ్రీధర్ రెడ్డి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



**ఇల్లందు జనవరి 19 జనంసాక్షి:** నందు మండలంలోని కట్టుగూడ గ్రామానికి చెందిన కుంజలక్ష్మి ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ సంక్షేమ హాస్టల్ లో వంట కుక్ గా పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుంద లక్ష్మి దశ దినకర్మలు ఈ ఆదివారంన వారి స్వగృహం అయిన భద్రాద్రి -కొత్తగూడెం (జిల్లా), ఇల్లందు మండలం, రేపల్లెవాడ గ్రామ పంచయతీలోని కట్టుగూడెం గ్రామంలో నిర్వహించగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కమిటీ, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు హాజరై ఘన నివాళులు అర్పించారు. వారి కుమారుడైన శ్రీ. కుంజ సునీల్ కుమార్, పరామర్శించి బాధాతప్త హృదయాలతో ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ. మోకాళ్ళ తిరుమలరావు . తాటి మధు మోకాళ్ళ సతీష్. గుమ్మడి రాము కుమార్ మిత్ర బృందం ఘన నివాళి పెంచడం జరిగింది.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యే సమక్షంలో చేరిక

**టేకులపల్లి, జనవరి 19 (జనంసాక్షి):** టేకులపల్లి మండలం సులానగర్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు పంచాయతీలకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు పలువురు కాంగ్రెస్ పార్టీలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో చేరి కండువాలు కప్పుకున్నారు. ఆదివారం సులానగర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. సులానగర్ నుండి సొసైటీ డైరెక్టర్ కుమ్మరి లావణ్య, గురువయ్య లతోపాటు మరి కొంతమంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు చేరారు. అదేవిధంగా ముత్యాలంపాడు క్రాస్ రోడ్ కు చెందిన మరికొన్ని కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా దేవానాయక్, కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్, ఇస్లావత్ రెడ్డినాయక్, మోకాళ్ళ పోశాలు,లక్కినేని శ్యామ్, భూక్య శివలాల్, గడ్డం మధు రెడ్డి,ఉల్లోజి ఉదయ్, రాస మల్ల నరస య్య, బద్రు, బానోతు రవి,భూక్య సర్దార్, లకావత్ శివాలాల్, హనుమం తు, వీరభద్రమ్,మాజీప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.







# ఘనంగా ప్రజా కవి వేమన జయంతి

**భద్రాచలం జనవరి 19 (జనం సాక్షి):** పట్టణంలోని రాఘవ నిలయంలో రెడ్డి అసోసియేషన్ సభ్యులు ప్రజాకవి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా వేమన చిత్రపటానికి పూలమాలవేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాఘవ నిలయం కార్యదర్శి రమణారెడ్డి సుధాకర్ రెడ్డి, గాదె మాధవరెడ్డి మాట్లాడుతూ 15 వ శతాబ్దానికి చెందిన ప్రజాకవి గాయకుడు, ఆధ్యాత్మికవేత్త ప్రజలందరినీ సన్మార్గంలో దైవభక్తిలో బ్రతకటానికి విలువలు, బ్రతకటానికి ఆహారం, బ్రతకటానికి సన్మార్గం ఎలా తెలుసుకోవాలో పద్యాల రూపంలో తెలియపరచిన మహానీయుడు వేమన అని కొనియాడారు. విశ్వదాభిరామ వినరవేమ అనగానే గుర్తొచ్చే కవి ఎవరైనా ఉన్నారా అని అంటే ఇన్ని వందల ఏళ్ల తరువాత కూడా ప్రతి తరానికి గుర్తొచ్చేది వేమన అని అన్నారు. ఎంతో శివ భక్తుడైన వేమన రెడ్డి 5వేల పైచిలుకు పద్యాలని తెలుగులో అనుసంధానం చేసి అందరికీ అర్థమయ్యేలా పద్యాలను వ్రాశాడని, అటువంటి విలువైన పద్యాలని రాబోవు తరాల వారికి అన్ని భాషల్లో అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దారా బాలాజీ, మోత్కూరి వీరయ్య, యశోద రాంబాబు, మధు. షేక్ అజీమ్, శ్రీధర్ రెడ్డి, చలపతిరావు, నరేందర్ రెడ్డి, రాఘవ నిలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జరిగే గిరిజన దర్బార్ కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**భద్రాచలం ఐటీడిఏ లో సోమవారం జరిగే గిరిజన దర్బార్ కు అధికారులందరూ సకాలంలో ఘనంగా ప్రజా కవి వేమన జయంతి**

భద్రాచలం జనవరి 19 (జనం సాక్షి): పట్టణంలోని రాఘవ నిలయంలో రెడ్డి అసోసియేషన్ సభ్యులు ప్రజాకవి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా వేమన చిత్రపటానికి పూలమాలవేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాఘవ నిలయం కార్యదర్శి రమణారెడ్డి సుధాకర్ రెడ్డి, గాదె మాధవరెడ్డి మాట్లాడుతూ 15 వ శతాబ్దానికి చెందిన ప్రజాకవి గాయకుడు, ఆధ్యాత్మికవేత్త ప్రజలందరినీ సన్మార్గంలో దైవభక్తిలో బ్రతకటానికి విలువలు, బ్రతకటానికి ఆహారం, బ్రతకటానికి సన్మార్గం ఎలా తెలుసుకోవాలో పద్యాల రూపంలో తెలియపరచిన మహానీయుడు వేమన అని కొనియాడారు. ఎంతో శివ భక్తుడైన వేమన రెడ్డి 5వేల పైచిలుకు పద్యాలని తెలుగులో అనుసంధానం చేసి అందరికీ అర్థమయ్యేలా పద్యాలను వ్రాశాడని, అటువంటి విలువైన పద్యాలని రాబోవు తరాల వారికి అన్ని భాషల్లో అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దారా బాలాజీ, మోత్కూరి వీరయ్య, యశోద రాంబాబు, మధు. షేక్ అజీమ్, శ్రీధర్ రెడ్డి, చలపతిరావు, నరేందర్ రెడ్డి, రాఘవ నిలయం సిబ్బంది పాల్గొన్నారు. హాజరుకావాలని ఐటీడీఏ పీవో బి రాహుల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలనుండి గిరిజనులు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో దరఖాస్తులను సమర్పించేం దుకు ఐటీడిఏకు వస్తుంటారని, వారి అర్జీలను స్వీకరించేందుకు యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటల కల్లా ఐటిడిఏ సమావేశం మందిరంలో హాజరుకావాలని పిఓ పేర్కొన్నారు.

# మనువాదుడైన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పై ఫిర్యాదు

**భద్రాచలం జనవరి 19 (జనంసాక్షి):** మంద కృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసి రాళ్లతో కొట్టి చంపుతామని తెలిపిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి, రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్లపై పట్టణ పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎమ్మార్పీఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమాన్నీఉద్దేశించి వారు మాట్లాడుతూ మూడు దశాబ్దల ఎమ్మార్పీఎస్ ఉద్యమం తుది దశకు చేరుకున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇచ్చిందన్నారు. ఓర్వలేని మాల నాయకులు అవాకులు, చవాకులు పేలుతున్నా రని, ఇది సమాజానికి మంచి పద్ధతి కాదన్నారు. ఇటువంటి వ్యక్తులకు సరి అయిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. సభ్య సమాజం తలవంచుకునేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై క్రిమినల్, చట్టపర చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్యావని, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క , ఎమ్మార్పీఎస్ కారుమంచి సతీష్ , పేరాల శోభన్ బాబు, పింగిలి నాగరాజు, తిప్పనపల్లి సమతా , పుల్లూరి సంధ్య , జయంతి లంకేశ్వరి, కొక్కెరపాటి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు బొక్కా రాంబాబు, కనుకు శ్రీనివాస్ , తోకల దుర్గ ప్రసాద్, అల్లెపు బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆశయం కోసం పని చేసేవారే అసలైన విజేతలు

బోనకల్, జనవరి 19, (జనం సాక్షి):
ఆశయం కోసం నిరంతరం ప్రయత్నం చేయడమే విజేతల లక్షణమని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఏది అసలైన విజయం అనే అంశంపై సెమినార్ లో పల్లా కొండలరావు మాట్లాడుతూ అనుకున్నది సాధించడమే విజయం అయితే చెడు అనుకుని సాధిస్తే నిరర్థక విజయం అవుతుందన్నారు. ఫలితంతో సంబంధం లేకుండా నిరంతరం ప్రయత్నం చేయడం ఆశయం ఉన్నవారికి మాత్రమే సాధ్యం అవుతుందని చెప్పారు. పని చేస్తే ఏదో ఒక ఫలితం వస్తుందన్నారు. ఫలితం అనుభవాన్ని ఇవ్వాలే తప్ప దిగులును పెంచకూడదన్నారు. గెలిస్తే మరో గెలుపు కోసం, ఓడితే తిరిగి గెలవడం కోసం పని చేయాలని తెలిపారు. ఆశకు గమ్యం ఉంటే ఆశయానికి ప్రయాణం మాత్రమే ఉంటుందన్నారు. వారసులకు ఆస్తి కంటే ఆశయాన్ని వారసత్వంగా పంచాలన్నారు. ఆశయం కోసం పని చేసేవారికి గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించే శక్తి వస్తుందన్నారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించే వ్యవస్థను సాధించే ఆశయం కోసం పని చేసే శక్తులు ఐక్యంగా పని చేస్తే అసలైన విజయం గురించి తెలుసుకోవడంతోపాటు ప్రతి రోజూ ఆనందంగా జీవించడం సాధ్యం అవుతుందని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల కలిగే



ప్రయోజనాలు గురించి కుక్కల కోటేశ్వరరావు వివరించారు. సిపిఎం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, జొన్నలగడ్డ సునీత, బంధం శ్రీనివాసరావు, బోయినపల్లి కొండలరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, గుగులోతు రామకృష్ణ, గురవయ్య, బోయినపల్లి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.





## మినీ ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ..

కల్లూరు జనవరి 19 (జనంసాక్షి)..
కల్లూరు పట్టణంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మినీ ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధికారి మదన్ రాజు, జోనల్ మేనేజర్ సంతోష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల సౌకర్యార్థం కల్లూరలు పట్టణంలో మిని ముత్తూట్ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించినట్లు తెలిపారు. బ్రాంచ్ కార్యాలయం ప్రారంభం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కల్లూరులో నూతనంగా ఏర్పాటు చేసి ప్రారంభించిన మినీ ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రజలు, వ్యాపార ,వాణిజ్య సంస్థల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత మినీ ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ కార్యాలయమును సంస్థకు చెందిన తెలంగాణ రాష్ట్ర అధికారి మధన్‌రాజ్ , జోనల్ మేనేజర్ సంతోష్, రీజినల్ మేనేజర్ నాగరాజు అడ్మిన్,రాయల ప్రసాద్ తో కలిసి సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు బ్రాంచ్ సిబ్బంది , కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ నాగలక్ష్మి పలువురు వ్యాపారవేత్తలు ప్రజలు పాల్గొన్నారు.

## నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలి

### సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు..




బూర్గంపహాడ్ జనవరి 19 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో సిఐటియు ఏర్పాటు చేసిన సమావేశంలో భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణకు పోరాటాలకు సిద్ధంకావాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పెయింటర్స్ యూనియన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నిర్మాణ రంగ కార్మికు సంక్షేమం పట్ల ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని విమర్శించారు. కార్మికుల కోసం ఖర్చుచేయాల్సిన సంక్షేమ నిధులు ప్రభుత్వం దొడ్డిదారిన అడ్డగోలుగా ఖర్చుపెడుతుందన్నారు. ప్రభుత్వపరంగా నిర్మించే అన్నిరకాల పనులకు కార్మికులను పనిలోకి తీసుకుని ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన డబుల్బెడ్రూం ఇళ్లలో సొంతిల్లు లేని నిర్మాణరంగ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇళ్లు మంజూరు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు సీఐటీయూ పోరాట ఫలితమన్నారు. ఈ సమావేశంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉప్పతల నర్సింహారావు, పెయింటర్ సీనియర్ నాయకులు సగ్గెం శ్రీను, తోట మల్లయ్య, సీహెచ్ రమణయ్య, ఓర్పు పండు, వెంకన్న, చందు, కోటయ్య, పెరిక స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ గా బోటుక రాజేశ్వర్ రావు..



లక్ష్మీదేవిపల్లి, జనవరి 19 (జనంసాక్షి)..
సింగరేణి కోల్ మైన్స్ ఐ ఎన్ టి యు సి సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గా బోటుక రాజేశ్వర్ రావు ను నియమిస్తు సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారి చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ 40 సంవత్సరాలనుండి ఐ ఎన్ టి యు సి కి చేస్తున్న సేవలను గుర్తించి తనను డిప్యూటీ జనరల్ సెక్రటరీ గా నియమించిన జాతీయ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జనక్ ప్రసాద్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఐ ఎన్ టి యు సి అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తు కార్మికుల కు అండగా ఉంటానని తెలిపారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

### కుడకుడ రోడ్డులో శ్రీ వేంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ ను ఆదివారం ప్రారంభించారు.శ్రీ వేంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన సేవలను అందించి వారి మన్ననలు పొందాలని అన్నారు.వినియోగదారుల నమ్మకాన్ని పొందినప్పుడే ఏ వ్యాపారమైన వృద్ధి చెందుతుందని అన్నారు.నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ రెడ్డి, హర్ష, కుమార్, నిర్వహకులు ధరావత్ జాను తదితరులు పాల్గొన్నారు.

## అర్హుల ఎంపిక జరగకుంటే గ్రామ సభలను అడ్డుకుంటాం



బోనకల్, జనవరి 19, (జనం సాక్షి):
మండలంలో ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించే గ్రామసభల్లో నిజమైన అర్హుల ఎంపిక జరగకుంటే గ్రామ సభలను అడ్డుకుంటామని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని కలకోట గ్రామంలో సిపిఐ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు పథకాలలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల సమక్షంలో ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ద్వారా అర్హుల జాబితా ఎంపిక చేయనున్నట్లు ఇప్పటికే అధికారులు తెలిపారన్నారు. ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకే దక్కాలని, అటుగా ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ కమిటీలు కృషి చేయాలని కోరారు. గ్రామ సభలలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు పనిచేయాలే తప్ప, గ్రామ కాంగ్రెస్ కమిటీల వ్యవహరించకూడదని హితవు పలికారు. గతంలో పంట నష్టపరిహారంలో పెద్ద ఎత్తున అధికారులు అవినీతికి, తావిచ్చారని, దీనిపై సిపిఐ అనేక నిరసన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. రానున్న రోజుల్లో పేదల పక్షాన ప్రజా పోరాటాలు రూపొందించి, పేదలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యంగల ఏలేష్, మాతంగి శ్రీనివాసరావు, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ బలుగూరి అచ్చయ్య, వెంకటమ్మ, చావా రామకృష్ణ, వసంత, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పాదయాత్రలో పలు సమస్యలపై సమరం

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర - కర్నె రవి
- అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాల మద్దతు
- నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి





మణుగూరు, జనవరి 19 (జనంసాక్షి):
ప్రజా సమస్యల పరిష్కారం కోసం రెండో విడత పాదయాత్ర ప్రారంభించానని సామాజిక కార్యకర్త, లాయరు కర్నె రవి అన్నారు. ఆదివారం మణుగూరు మండలం తిర్లాపురం సమ్మక్క సారలమ్మ గుడి వద్ద అఖిలపక్ష నాయకులు ప్రజాసంఘాలు స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మణుగూరు మండలంలోని ప్రధాన సమస్యలో ఒకటి మణుగూరు బిటీపిఎస్ నుంచి ఏటూరునాగారం వెళ్లే ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మత్తులు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.సమ్మక్క సారలమ్మ సాక్షిగా రెండో విడత పల్లె పాదయాత్ర ప్రారంభించారు. ఈ పల్లె పాదయాత్రకు తిర్లాపురం గ్రామానికి చెందిన అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు మద్దతు తెలిపారు. ప్రభుత్వానికి పలు సమస్యలతో కూడిన వినతులు ఇవ్వడం జరిగింది..గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలన్నారు. మణుగూరు పరిధిలోని గిరిజనులకు గిరిజన పట్టాలు ఇవ్వాలని, భద్రాద్రి పవర్ ప్లాంట్ రైల్వే ట్రాక్ లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు. మణుగూరు మండలంలో సింగరేణి కొత్త గనులు ఏర్పాటుచేసి స్థానికులకు ఉపాధి కల్పించి మణుగూరు అబివృద్ధి చేయాలని కోరారు.సింగరేణి, భద్రాద్రి పవర్ ప్లాంట్ లో స్థానిక నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పనకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ప్రతి సమస్య పరి పరిష్కారం అయ్యే వరకు పేద ప్రజల కోసం పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘం నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సామాజిక వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కల్లూరు జనవరి 19 (జనంసాక్షి)
తెలంగాణ. రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి, సంక్షేమే లక్ష్యంగా ముఖ్యమంత్రి. ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ స్పష్టం చేశారు. ఆదివారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆవరణలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను పలువురు లబ్ధిదారులకు డాక్టర్ మట్టా దయానంద్, ఏఎంసీ చైర్మన్ నీరజాదేవి పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పేదల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకుని పలు కార్పొరేట్ ప్రైవేటు ఆసుపత్రులలో వైద్య సేవలు పొందిన ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహకారం అందిస్తూ పేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యాలయం లో ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులకు ఉపయోగపడే యంత్రములను పరిశీలించారు..ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు ,ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి,కల్లూరు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, యువజన కాంగ్రెస్ నాయకులు ధారా రంగ, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు పాప బత్తిని నగేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ పరిమి భరత్, హనుమా తండా మాజీ సర్పంచ్ ధారావత్ మోహన్ నాయక్ జిల్లా





మైనార్టీ సెల్ నాయకులు షేక్ బాజీ భాయ్,, యాస శ్రీకాంత్, పొన్నూరు వెంకటేశ్వరరావు, దామాల రాజు, జంగం నరసింహారావు, కుంచాల వీరయ్య, ఎనుముల రాము యాదవ్ ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ముత్తగూడెం చెక్ పోస్ట్ వద్ద జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు

**పెనుబల్లి, జనవరి 19 (జనంసాక్షి)**
జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు సందర్భంగా ఆదివారం పెనుబల్లి మండలం కల్లూరు చెక్ పోస్ట్ ముత్తగూడెం వద్ద ఎఎంవిఐ బి. విజయశాంతి డ్రైవర్లకు, ముఖ్యంగా హెవీ వెహికిల్ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్ పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ వాహనాలు రోడ్లపై నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్నెస్, ఇన్సూరెన్స్ పొల్యూషన్ డాక్యుమెంట్ల జిరాక్స్ కాపీలను వాహనంలో భద్రపరచుకోవాలని సూచించారు, సెల్ ఫోన్ మాట్లాడుతూకాని, మద్యం సేవించి గాని వాహనాలను నడపడం నేరమని అన్నారు, మూల మలుపులో, ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, కార్యక్రమంలో కానిస్టేబుల్ వి.నిశ్చల, సీతారాములు, సాహిల్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

కనగల్లు. జనవరి 19 (జనం సాక్షి)
సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి కోరారు. ఆదివారం మండల పార్టీ కార్యాలయంలో మహాసభల పోస్టర్నుఆ విష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 25న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ ఉంటుందని అనంతరం ఈనెల 26 27 28 తేదీలలో జరిగే పార్టీ భవిష్యత్తు కార్యాచరణ సమావేశంలో కర్షక కార్మిక నిరుపేద ప్రజల సమస్యలపై పలు తీర్మానాలు చేయనున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కాను గు లింగస్వామి మండల కమిటీ సభ్యులు షేక్ సుల్తానా కందుల సైదులు బోగారి బిక్షం రాంబాబు వెంకన్న నాగమణి తదితరులున్నారు.



## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఇనుముల పిచ్చయ్య

చంద్రుగొండ, జనవరి 19( జనం సాక్షి):
చంద్రుగొండ జూలూరుపాడు అడ్డా ఆటో యూనియన్ అధ్యక్షులుగా ఇనుముల పిచ్చయ్యను ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పోచం హనుమంతరావు, కోశాధికారిగా కాకటి జగన్నాథం, గౌరవ అధ్యక్షులుగా రెడ్డి పోగు రవి, ప్రధాన కార్యదర్శిగా షేక్ అన్వర్ హుస్సేన్, ఆర్గనైజర్ జగదీష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇనుముల పిచ్చయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఓనర్లకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అదేవిధంగా బ్యాంకుల ద్వారా సబ్సిడీకి రుణాలు అందజేయాలని కోరారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని ఆటోలలో ఎక్కేవారు లేక తాము దీనావస్థతకు చేరుకున్నామని ప్రభుత్వం ప్రతినెల 5 వేల రూపాయలు ఫించన్ అందజేయాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 21వ తేదీ నుంచి మండలంలో గ్రామసభలు ప్రారంభం

**కల్లూరు జనవరి 19 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 వ తేదీ నుంచి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డులు తదితర పథకాల లబ్ధిదారుల జాబితా ప్రకటనకు సంబంధించి ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మండలం వ్యాప్తంగా ఆయా పంచాయతీల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దయాగల చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 31 పంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21వ తేదీ ఉదయం 9 గంటల నుండి కల్లూరు ,చెన్నూరు ,చిన్న కోరుకొండి ,రఘునాథగూడెం పేరు వంచ , ఎర్ర బోయినపల్లి, పోచారం, కప్పల బంధం ,ముచ్చవరం 22వ తేదీన నారాయణపురం, ఎన్నవల్లి మర్లపాడు చంద్రుపట్ల, కొర్లగూడెం , లక్ష్మీపురం పెద్ద కోరుకొండి బత్తులపల్లి ఓబులరావు బంజర పడమర లోకవరం మధ్యాహ్నం రెండు గంటలకు పాయపూరు తూర్పులోకవరం, 23వ తేదీ తెలగవరం వచ్యా నాయక్ తండ ,యజ్ఞ నారాయణపురం ,లింగాల తాళ్లూరు గోకవరం ముగ్గ వెంకటాపురం .పుల్లయ్య బంజర తదితర గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభ లో ప్రజల ముందు అర్హత కలిగిన లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీ సమక్షంలో ఎంపిక చేయుటకు గాను గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాలకు అర్హత ఉండి జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరు గ్రామసభలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఆయా గ్రామాల్లో జరిగే గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ గా తోటమల్ల

◆ త్వరలో మండల,నియోజకవర్గ కమిటీలు ఏర్పాటు...

◆ నూతన జిల్లా కన్వీనర్... తోటమల్ల రమణమూర్తి వెల్లడి

**చర్ల, జనవరి 19, జనంసాక్షి**
దళితుల ఐక్యతే ప్రధాన ఏజెండాగా పనిచేస్తూ ముందుకు సాగుతామని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి వెల్లడించారు. శనివారం పాల్వంచ పట్టణ కేంద్రంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్లో పాల్వంచ పట్టణ అధ్యక్షులు దారా చిరంజీవి అధ్యక్షతన ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు కాలే పుల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ మాల మహానాడు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో జాతీయ కార్యదర్శి,జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్ సమక్షంలో నూతన జిల్లా కన్వీనర్ గా తోటమల్ల రమణమూర్తి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కన్వీనర్ గా ఎన్నికైన రమణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తూ, దళితుల ఐక్యతే ప్రధాన ఏజెండాగా పని చేస్తామని వెల్లడించారు.జిల్లాలో మాలల సంక్షేమం కోసం శక్తి మేర కృషి చేస్తామని తెలిపారు.అలాగే త్వరలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్ రావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పర్యటించి నియోజకవర్గ కమిటీలు, మండల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.గతంలో ఉన్న అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.తన నియామకానికి కృషి చేసిన జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



అలాగే జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా, నియోజకవర్గ, మండల మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుండిగళ్ల చంద్రకళ ఆకస్మిక మృతి దిగ్భ్రాంతికరం

**కొండమల్లేపల్లి, జనవరి 19 జనంసాక్షి :**



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ దుండిగల్ల చంద్రకళ (58) ఆకస్మిక మృతి దిగ్భ్రాంతికరమని పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు, వివిధ అసోసియేషన్ ల అధ్యక్షులు, వివిధ పత్రికల విలేకరులు, పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు, ఆత్మీయులు, బంధుమిత్రులు స్వర్గీయ దుండిగళ్ల చంద్రకళ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 2000 - 2001 ఎస్ ఎస్ సి విజయమేరి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆశయ సాధనలో మా లక్ష్య చేదనలో**
**మార్గదర్శకులైన గురువులకు**
**పాదాభివందనాలు**
**పూర్వ విద్యార్థులం మేము..**
**అపూర్వ విద్యార్థులం**
**ఒక చెట్టుకు పూసిన పువ్వులం కాదు.ఒక**
**తల్లి కడుపున పుట్టిన బిడ్డలము కాదు**
**అయినా ఆత్మీయనురాగాలను**
**పంచుకున్న మా బంధం స్నేహబంధం.**
**25 సంవత్సరాలకు గెట్ టుగెదర్**
**కార్యక్రమం నిర్వహించుకోవడం**
**సంతోషంగా ఉంది**

**కొండమల్లేపల్లి, జనవరి 19 జనంసాక్షి :** కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక విజయ మేరీ పాఠశాలలో 2000 – 2001 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు.పట్టణంలోని విజయ మేరీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి ప్రసాద్, నాగయ్య, మల్లికార్జున్, కొండల్, జీవన్ సింగ్ ఆధ్వర్యంలో 2000–2001 సంవత్సరంలో పదవ తరగతి చదివిన తమ యొక్క తోటి స్నేహితులతో కలిసి వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను పిలిచి స్వాగతించి పూల దండలు, శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేసి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత కూడా మేము స్నేహితు లందరము కలిసి చదువుకున్న పాఠశాలలో గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వ హించు కోవడం పాత రోజులను సంతోషకరమైన బాధాకరమైన విషయాలను గుర్తుచేసుకొని మాట్లాడుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు వరదారెడ్డి, జాజిరెడ్డి, అంజయ్య, జోసెఫ్,నర్సిరెడ్డి ఉపాధ్యాయురాలు రజిన, వసంత,విజయలక్ష్మి, పూర్వ పాఠశాల విద్యార్థులతో ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.సరిగ్గా 25 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు.విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు నాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని వారి ముఖాల్లో వెలుగులు నిండాయి.ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు.



## కోదాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం..

**అనంతగిరి మండల వాసి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయం**
**నరేష్ సారథ్యంలో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తాం**
**టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ మండల అధ్యక్షులు నకిరేకంటి నాగేంద్రబాబు**
**మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ..**

**కోదాద, జనంసాక్షి:** అనంతగిరి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొలిచలం నరేష్ కోదాడ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం నిజంగా అభినందనీయమని టీయూడబ్ల్యూజే 143 యూనియన్ మండల అధ్యక్షులు నకిరేకంటి నాగేంద్రబాబు,ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ పేర్కొన్నారు.ఆదివారం నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నరేష్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ.... అనంతగిరి నూతన మండలం ఏర్పడిన నాటి నుండి జర్నలిస్టుగా నరేష్ కొనసాగారని అనంతరం కోదాడ నియోజకవర్గం ఇన్చార్జిగా వారి పత్రిక తరపున బాధ్యతలు తీసుకొని మంచి వార్త కథనాలను అందిస్తూ, నూతనంగా పత్రికా రంగంలోకి అడుగుపెడుతున్న జర్నలిస్టులకు సలహాలు సూచనలు అందించుతూ ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు.నిరంతరం ప్రజా సమస్యలపై తనదైన శైలిలో వార్త కథనాలను అందిస్తూ అందరిచేత మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక చేయటంలో టీయూడబ్ల్యూజే 143 యూనియన్ జిల్లా అధ్యక్షులు వజ్జే వీరయ్య సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకటేశ్వర్లు,సీనియర్ జర్నలిస్టులు కొలిచలం శ్రీను,బూర సత్య నారాయణ గౌడ్,గద్దె రాంబాబు,బానోతు రవి,గరిడేపల్లి రాము, కొలిచలం హరిబాబు పాల్గొన్నారు.




# శ్రమ దోపిడికి గురౌతున్న వంట కార్మికులు

**డిమాండ్ల సాధనకై 27న కలెక్టరేట్ వద్ద దర్నా**
**ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్**

పాల్వంచ, జనవరి 10 (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వంట చేసి పెడుతున్న మహిళా వంట కార్మికులకు రోజుకు వంద రూపాయలు ఇస్తూ శ్రమ దోపిడికీ గురి చేస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ఆరోపించారు. ఆదివారం పాల్వంచ లో సిఆర్ భవన్ లో జరిగిన జిల్లా స్థాయి సదస్సు సత్తెన్నపల్లి విజయ లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సు లో పాల్గొన్న నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం గొప్పలు చెప్పు విద్యార్థులకు బలమైన పౌష్టిక ఆహారం అందిస్తున్నాం అన్న మాటలకు చేతలకు నక్కకు నాగ లోకానికి ఉన్న తేడా ఉందన్నారు. బహిరంగ మార్కెట్ లో నిత్యావసర ధరలు, కూరగాయలు, కోడి గుడ్లు ధరలు ఆకాశాన్ని అంటుచున్నవి ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జి రూ.6 రూపాయలు ఇస్తున్నారని రూ.6కు టి రావటం లేదని ప్రభుత్వం మాత్రం పౌష్టిక ఆహారం అందిస్తున్నాం అనే మాటలు నేతి బిరకాయలో నెయ్యి లా ప్రభుత్వం మాటలు ఉన్నాయి అని అన్నారు. కోడిగుడ్డు ధర మార్కెట్ లో రూ.8 ఉంటే ప్రభుత్వం రూ.5 ఇస్తున్నారని వారానికి 3 గుడ్లు కు పెరిగిన ధర ఎవరు బరాయిస్తారని అన్నారు. గుడ్లు పెట్టిన లాస్ వలన వంట కార్మికులకు నెలకు రూ.1500లు నష్ట పోతున్నారని అన్నారు. ఈ సదస్సు లో ఏఐటీయూసీ జిల్లా నాయకులు వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, వెంకట్రామయ్య, ప్రభావతి, పద్మ, రమ, శ్రావణి, వెంకటమ్మ, శ్రీలక్ష్మి, శాంత,మంగమ్మ,బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 71వ అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పురుషులు, మహిళలల జట్టు ఎంపిక



**నాగార్జునసాగర్,జనవరి 19(జనంసాక్షి)** 71వ అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పురుషులు మరియు మహిళ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు నలగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ఆర్.భూలోకరావు మరియు కర్తయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు .అనంతరం మాట్లాడుతూ అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి పురుషులు మరియు మహిళ ల సీనియర్ కబడ్డీ జట్టును ఈనెల 22వ తేదీన గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామం లో మధ్యాహ్నం 1 గంటలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. పురుషుల విభాగంలో 85 కేజీలు, మహిళల విభాగంలో 75 కేజీల లోపు ఉండాలన్నారు. ఎంపికైన జిల్లా పురుషుల కబడ్డీ జట్టును వచ్చే నెల ఫిబ్రవరి 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు ఆదిలాబాద్ లో నిర్వహించే 71వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనున్నట్లు తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని అన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితుడికి అప్పగింత

**ఎస్సై సంపత్**



**నాగార్జునసాగర్,జనవరి 19 (జనంసాక్షి)** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన నాట్కో విశ్రాంత ఉద్యోగి అయిన శ్రీను తన కుటుంబంతో కలిసి విజయ్ విహార్ నందు గల క్యాంటీన్ కి వెళ్లి భోజనం చేసి ఇంటికి వెళ్లి చూసుకోగా తన మొబైల్ ఫోన్ మిస్ అయినట్టుగా గమనించి ఎంత వెతికినా కనిపించకపోవడంతో విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి ఫిర్యాదు పై స్పందించిన విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ వెంటనే కానిస్టేబుల్ సతీష్ రెడ్డి తో కలిసి సాంకేతికత సహాయంతో మొబైల్ ఫోన్ ట్రేస్ చేసి బాధితుడికి అందజేయడం జరిగింది.ఫిర్యాదు అందిన వెంటనే త్వరితగతిన స్పందించి తన మొబైల్ ట్రేస్ చేసి అప్పగించిన విజయపురి టౌన్ పోలీస్ సిబ్బందికి బాధితుడు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా గండూరి కృపాకర్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా 4వ సారి గండూరి కృపాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు గండూరి కృపాకర్ కు అభినందనలు తెలిపారు.ఆదివారం గండూరి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికలలో గండూరి కృపాకర్ నాలుగవ సారి పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సింగిరికొండ ప్రదీప్ కుమార్, కోశాధికారి అనంతుల రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా గుండా మధుసూదన్, సాగిరాజు మదుసూదన్ రాజు, సయ్యద్ షఫి, సహాయ కార్యదర్శిగా బొమ్మగాని సైదులు, సంయుక్త కార్యదర్శిగా తేలుకుంట్ల చంద్రశేఖర్, దాసరి రమేష్, పిఆర్ఓగా పాపని యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం గండూరి కృపాకర్ మాట్లాడుతూ తనను నాలుగవ సారి సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.అందరికి అందుబాటులో ఉంటూ సంఘ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల అధికారులుగా గండూరి శంకర్, సింగిరికొండ రవీందర్, మొరిశెట్టి కోటేశ్వరరావు,ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్ వ్యవహరించారు.

# ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో ప్రెస్ క్లబ్ విజయం

**క్రీడలతో ఒత్తిడిని జయించవచ్చు - ఎస్సై ఎన్.రాజారాం**



**కారేపల్లి, జనవరి19(జనంసాక్షి):** కారేపల్లి జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ప్రెస్‌క్లబ్, పోలీస్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో ప్రెస్ క్లబ్ జట్టు విజయం సాధించింది. అంబేద్కర్‌యూత్ ఆధ్వర్యంలో కారేపల్లి, కామేపల్లి మండలాల స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఈసందర్భంగా అంబేద్కర్ యూత్ ప్రెస్, పోలీస్ జట్లకు క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించింది. ఇరు జట్లులో ఉత్సహంగా ఆటలో పాల్గని తమ జట్టు విజయం కోసం శ్రమటోడ్చారు. అంతకు ముందు ప్రెస్ టీం కెప్టెన్ పాలిక శ్రీను, పోలీస్ టీం కెప్టెన్ ఎస్సై ఎన్.రాజారాంలు టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వృత్తి పరంగా రెండు విభాగాలు ఎంతో వత్తిడితో కూడుకున్నవన్నారు. క్రీడలతో ఎంతటి ఒత్తిడినైనా జయించవచ్చన్నారు. యువత తమ దృష్టి చేదు వ్యసనాల నుండి దృష్టి మరలించి తమ కేరియర్‌పై దృష్టి పెట్టాలన్నారు. జీవితంలో ఒత్తిడిని జయిస్తే విజయం దరి చేరుతుందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్‌కిషోర్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కే.వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యూత్ నాయకులు ఆదెర్ల అంజయ్య తదితరులు పాల్గన్నారు.



## బ్రహ్మంగారి ఆలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

కారేపల్లి, జనవరి19(జనంసాక్షి) : కారేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రారంభానికి వైరా ఎమ్మెల్యేకు మాలోత్ రాందాస్ నాయక్‌ను అలయ కమిటీ ఆహ్వానించింది. ఆదివారం వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఇంటికి వెళ్ళి ఆయనకు ప్రారంభోత్సవ ఆహ్వానాన్ని అందజేశారు.మార్చి 2న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీగోవిందమాంబ సమేత బ్రహ్మం గారి విగ్రహాలతో పాటు ధ్వజ స్తంభప్రతిష్టను నిర్వహించనున్నారు. ఆహ్వాన పత్రం అందించిన వారిలో ఆలయ కమిటీ అధ్యక్షకార్యదర్శులు తుమ్మోజు రాంమ్మూర్తి, వేములూరి కోటాచారి, పోలోజ రామాగారిస కల్లూరి నాగాచారి, గుండోజు బ్రహ్మచారి, సంగు నాగేశ్వరరావు, మోజేపల్లి వాసుదేవచారి తదితరులు పాల్గొన్నారు.



# ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



కారేపల్లి, జనవరి19(జనంసాక్షి) : ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఫిబ్రవరి 16వ తేదివరకు ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల 23 ఏకలవ్య పాఠశాలలలో 1380 ఖాళీలకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించి ప్రవేశ పరీక్ష నిర్వహించి దానిలో వచ్చిన మార్కులు ఆధారంగా రిజర్వేషన్ పాటిస్తూ విద్యార్ధుల ఎంపిక జరుగుతుందన్నారు. దరఖాస్తులను టీఎస్ఈఎంఆర్ఎస్.తెలంగాణ.జీవోవీ.ఇన్ చేసుకోవచ్చన్నారు. గిరిజన, తల్లిదండ్రులు లేని, దివ్యాంగులైన తల్లిదండ్రులు గల విద్యార్ధులు ఐదవ తరగతి చదివి ఉండి మార్చి 2025 నాటికి 10 నుంచి 13 ఏండ్ల లోపు వయస్సు ఉండి ఉండాలన్నారు. విద్యార్ధుల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం పట్టణ ప్రాంతం రూ.2లక్షలు, గ్రామీణ ప్రాంతం వారి ఆదాయం రూ. 1.50 లక్షలు లోపు ఉండాలన్నారు. మార్చి 16 న ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్షా రుసుం రూ.100 ఉంటుందని తెలిపారు. సింగరేణి ఏకలవ్య స్కూల్ 6వ తరగతిలో 30 మందికి బాలికలకు, 30 మంది బాలురకు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తిగల వారు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## 21 నుండి లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

కారేపల్లి, జనవరి19(జనంసాక్షి) : ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికకు ఈనెల 21వ తేది నుండి మూడు రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా సహకార అధికారి జీ.గంగాధర్ తెలిపారు. ఆదివారం గ్రామసభల నిర్వాహణపై ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలంలోని 41 గ్రామపంచాయతీలలో 21,22,23 తేదిలలో తప్పని సరిగా గ్రామసభలు నిర్వహించి దరఖాస్తుదారుల జాబితాను ప్రకటించాలన్నారు. లబ్ధిదారులను ఎంపికను గ్రామసభలో ప్రకటించాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎస్సై ఎన్.రాజారాం, ఏవో బీ.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిక కుల సంఘం క్యాలండర్ ను ఆవిష్కరించిన కోట సుధాకర్



**రామన్నపేట, జనవరి 19 (జనంసాక్షి):** మండలంలోని ఎన్నారం గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా పెరిక కుల సంఘం క్యాలెండర్ ను ఆదివారం జిల్లా అధికార ప్రతినిధి కోట సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిక కుల సోదరులందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మన జిల్లాలో ఉండటం మన అదృష్టమని అక్కడ మన కుల భవన నిర్మాణం చేపట్టాల్సిన బాధ్యత మనకు ఎంతైన ఉన్నదని తెలిపారు. మనమందరం ఏకతాటిపై ఉండి భవన నిర్మాణం చేపట్టుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మద్ది రమేశ్ ఉపాధ్యక్షుడు బొట్టు నరహరి మద్దె పెద్ద క్రిష్ణ, చిన్న క్రిష్ణ, కొక్కు చిత్తరంజన్, బొట్టు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**కారేపల్లి, జనవరి19(జనంసాక్షి) :** కారేపల్లి మండలం మాజీ ఎంపీటీసీ బానోత్ లాల్ నాయక్ తండ్రి బానోత్ దేవ్లానాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ మాజీ ఎంపీటీసీ లాలునాయక్‌ను ఫోన్‌లో ఆదివారం పరామర్శించారు. దేవ్లానాయక్ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. దేవ్లానాయక్ కుటుంబాన్ని జీవన్‌లాల్ యూవసేన రాష్ట్ర నాయకులు అజ్మీర వీరన్న పరామర్శించారు.

## లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలోనే నిర్వహించాలి

**ఆదివాసి గిరిజన సంఘం**



**కారేపల్లి, జనవరి19(జనంసాక్షి)** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇంది రమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలలో నిర్వహించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండలం ఎర్రబోడులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇండ్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న వారి పేర్లు అధికారులు నిర్వహిస్తున్న సర్వే జాబితాలో లేక పోవటం బాధ్యత రహిత్యమన్నారు. జరిగిన తప్పిదాన్ని సవరించి దరఖాస్తులు లేకున్నా సర్వే నిర్వహించి అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. 10 ఏండ్లుగా పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వలేదని, లబ్ధిదారుల ఎంపికను రేషన్ కార్డులతో ముడి పెట్టకుండా చేయాలని కోరారు. ఈకార్యక్రమం లో గిరిజన సంఘం నాయకులు కరపటి సీతారాములు, కల్తి రామచంద్రు, శ్రీను, పూనెం బాబు, చరప వీరస్వామి, కరపటి లక్ష్మయ్య, వెంకన్న, పాయం ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతగా అంబేద్కర్ యూత్

కారేపల్లి, జనవరి19(జనంసాక్షి) : అంబేద్కర్ యువజన సంఘం యూత్ ఆధ్వర్యంలో కారేపల్లిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో అంబేద్కర్ యూత్ జట్టు విజయం సాధించింది. ఆదివారం ఫైనల్ మ్యాచ్లో కారేపల్లి అంబేద్కర్ నగర్ యూత్, కారేపల్లి -ఏ జట్లు తలపడగా.. తొలుత బ్యాటింగ్ చేసిన అంబేద్కర్ యూత్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 49 పరుగులు చేసింది. 50 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కారేపల్లి -ఏ జట్టు 8 వికెట్లు కోల్పోయింది. నాలుగు బంతుల్లో నాలుగు పరుగులు చేయాల్సి ఉండగా, నిర్ణీత సమయానికి బ్యాట్ మ్యాన్లు క్రీడా మైదానంలోకి రాకపోవడంతో ఎంపైర్లు కారేపల్లి-ఏ జట్టును 46 పరుగుల వద్ద ఆల్ అవుట్‌గా ప్రకటించి, అంబేద్కర్ యూత్ జట్టు గెలిచినట్లు ప్రకటించారు. దీంతో టోర్నమెంట్ విజేతగా కారేపల్లి అంబేద్కర్ నగర్ యూత్ జట్టు, రన్నర్‌గా కారేపల్లి -ఏ జట్టు నిలిచింది.



# కమ్యూనిస్టులు రిపోర్టర్లు ఇరువురిది ఒకటే బాట..

◆ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే ఇరువురి నైజం

◆ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి..

కోదాడ,జనంసాక్షి: సమాజంలో కమ్యూనిస్టులది,రిపోర్టర్లది ఒకటే బాటని ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే ఇరువురి నైజం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు.కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కొలిచలం నరేష్ కు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని నరేష్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మిత్రుడు నరేష్ కి నియోజకవర్గం అధ్యక్షుడిగా పదవి రావడం నిజంగా అభినందనీయమన్నారు. అనేక వార్త కథనాలను ప్రజలకు అందిస్తూ సమస్యల పరిష్కారంలో ముందుంటాడని భవిష్యత్తులో కూడా అదే ధోరణిని కనబరిచి మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.సమాజంలో పత్రికలది ప్రధాన పాత్ర.ఒక్క పత్రిక వెయ్యిమంది సైన్యంతో సమానం అని పేర్కొన్నారు.పత్రికలు సమాజాన్ని ఎంత గొప్పగా ప్రభావితం చేస్తాయని,స్వాతంత్ర్య ఉద్యమం తెలంగాణ ఉద్యమాన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే143 యూనియన్ మండల అధ్యక్షులు నకరికంటి నాగేంద్రబాబు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకటేశ్వర్లు,సీనియర్ జర్నలిస్టులు కొలిచలం శ్రీను,బూర సత్యనారాయణ గౌడ్,గద్దె రాంబాబు,బానోతు రవి,గరిడేపల్లి రాము, కొలిచలం హరిబాబు పాల్గొన్నారు.







## తుంగతుర్తి లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

### సంకినేని రవీందర్రావు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**తుంగతుర్తి, జనవరి 19 (జనంసాక్షి)**

తీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు.. తమ చిన్ననాటి స్మృతులకు వేదికగా మారింది తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 44 సంవత్సరాల క్రితం అదే పాఠశాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం భావోద్వేగాల నడుమ సాగింది.1980-81 మరియు 1981-82 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. బతుకు పోరాటంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగస్తులయితే మరి కొంతమంది వివిధ రంగాలలో స్థిరపడగా పేద ధనిక భేదం లేకుండా 44 సంవత్సరాల వెనకకు వెళ్లి చిన్నవారిగా మారి తమ వయస్సు,హోదాలను మరిచి బాల్య స్మృతులను నెంబర్ వేసుకుంటూ ఆడి పాఠశాలలో వారు చదువుకున్న తరగతి గదులను, క్రీడా ప్రాంగణమును, చిలిపి చేష్టలను, గురువుల దండనలు, వారి ఆప్యాయతను గుర్తుచేసుకొని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు మేళ, తాళాలు, చప్పుళ్లతో, పూలు చల్లుతూ సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. అనంతరం వారిని సన్మానించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. వివిధ రంగాలలో ఈరోజు నిలధోక్కోవడానికి అప్పుడు ఉపాధ్యాయులు అందించిన చదువు, క్రమశిక్షణ నే అని కొనియాడారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులకు గడ్డం శ్రీనివాస్ రెడ్డి. ఆకారపు రామయ్య. ఇంద్రసేనారెడ్డి తో పాటు పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో. విద్యార్థులు సంకినేని రవీందర్రావు. పాలకుర్తి ఎల్లయ్య. వేణు. విష్ణు మూర్తి. గుండెగాని శ్రీహరి. కోదాటి మోహన్రావు. భుజంగరావు. తాజుద్దీన్. శ్రీనివాసరావు. కాంతయ్య. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు



## రిటైర్మెంట్ వయస్సు పెంపుపై వస్తున్న ప్రచారంపై స్పష్టత ఇవ్వాలి

### ఒకవేళ పెంచే ఆలోచన ఉంటే విరమించుకోవాలి -డిటిఎఫ్ రాష్ట్ర శాఖ

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు 61 సంవత్సరాల నుండి 63 సంవత్సరాలకు పెంచనున్నారని విస్తృతంగా వార్తల వస్తున్నాయని, ఒకవేళ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంపు విషయమై ప్రభుత్వానికి ఆలోచన ఉంటే వెంటనే విరమించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సోమయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎస్.భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా కేంద్రంలోని సిటీ హైస్కూల్ లో జరిగిన సూర్యాపేట జిల్లా డిటిఎఫ్ నాల్గవ వార్షిక కౌన్సిల్ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు.గత ప్రభుత్వం పదవి విరమణ వయస్సు 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాలకు పెంచడం ద్వారానే అనేక మంది నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని అన్నారు.డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగయ్య అధ్యక్షతన జరిగిన వార్షిక కౌన్సిల్ సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు సిహెచ్.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు వేణు, ఆనంద్ భాస్కర్, రమణ, సిద్ధిక్ పాషా, జి.వెంకటేశ్వర్లు, టీ.ప్రభాకర్, క్రాంతికుమార్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా పూర్వ అధ్యక్షులు ఎం.దశరథ రామారావు, తెలంగాణ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ.పున్నయ్య, నల్గొండ జిల్లా డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి.వెంకులు ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సత్తయ్య పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ నిలిపివేత

**గుర్రంపోడు మండలం జనవరి: 19 (జనంసాక్షి)**



గుర్రంపోడు మండలంలో సోమవారం, మంగళవారం 400కేవీ విద్యుత్ లైన్ దామరచర్ల నుండి చౌటుప్పల్ వరకు నూతన లైన్ ఏర్పాటు చేస్తున్న కారణంగా గుర్రంపోడు, పోచంపల్లి సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలకు త్రీ పేస్ సప్లై ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిలిపివేయడం జరుగుతుంది. సింగిల్ ఫేస్ మాత్రమే సప్లై ఉంటుంది.అదేవిధంగా కొప్పోలు మరియు పిట్టలగూడెం సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు త్రీ పేస్ సప్లై నిలిపివేయబడుతుంది, సింగిల్ పేస్ సప్లై మాత్రమే ఉంటుందని గుర్రంపోడు విద్యుత్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఇది మంగళవారం కూడా కంటిన్యూ అవుతుందని ఆయన అన్నారు. రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మర్రిగూడ, జనవరి 19,( జనంసాక్షి)**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మర్రిగూడ మండలంలో జరిగింది, మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామానికి చెందిన బూడిద రాములు, వయసు 70 సంవత్సరాలు సొంత వాహనం టూవీలర్ పై లోయపల్లి నుండి వడ్డేపల్లికి వెళ్తుండగా రాంరెడ్డి పల్లి గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద అదుపుతప్పి కింద పడడంతో తీవ్రగాయాలతో సంఘటన స్థలంలోనే మరణించి నట్లు తెలిపారు, అతని కుమారుడు బూడిద ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేసినట్టు తెలిపారు

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



**రామన్నపేట, జనవరి 19 (జనంసాక్షి) :**

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన గర్దాసు యాదగిరి, జిల్లాల సుభద్ర ఇటీవల మృతిచెందారు. ఆదివారం నిర్వహించిన దశ దిన కర్మలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు హాజరై వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ పూస బాలమణి నర్సయ్య, పూస బాలకిషన్, గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గుత్త నర్సిరెడ్డి, పెద్దగోని వెంకటేష్, మందడి గోపాల్ రెడ్డి, ఎండి రెహన్, గోదాసు పృథ్వీరాజ్, రమేష్, బంధారపు వెంకటేష్, మల్లం మల్లయ్య, పబ్బు మల్లేష్, పబ్బు రమేష్, కేస కిరణ్, పూస అర్జున్, రుద్రాల విక్కి, పబ్బు మచ్చేందర్, కేస ప్రవీణ్, కేస సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21 నుండి ప్రత్యేక పథకాల దరఖాస్తుల స్వీకరణ

### అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో ఆర్.భాస్కర్

**భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (జనంసాక్షి):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు ప్రత్యేక పథకాలను ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడతాయని ఎంపీడీవో ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పథకాల గురించి వివరిస్తూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ రేషన్ కార్డులు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించబడతాయని గ్రామసభలోనే ప్రత్యేకంగా ఏర్పరిచిన కౌంటర్లలో వారి దరఖాస్తులు ఇచ్చి రసీదు పొందాలని, ఈ నెల 21వ తేదీన జలాల్ పూర్, మెహర్ నగర్, గోస్కొండ, పెదరాలపల్లి, సాయినగర్, జగత్ పల్లి, 22వ తేదీన పెద్దగూడెం, జూలూరు, కనుముక్కుల,దంతూర్, వంకమామిడి, ధర్మారెడ్డి పల్లి, 23వ తేదీన కాప్రాయిపల్లి, రామలింగం పల్లి, జీబ్లాక్ పల్లి, దొతిగూడెం, అంతమ్మగూడెం, 24వ తేదీన శివారెడ్డి గూడెం, భీమనపల్లి, ఇంద్రియల్, పిల్లయిపల్లి, దేశముఖి గ్రామాలలో గ్రామసభల ద్వారా స్వీకరించబడతాయని అర్హత కల్గిన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పాయం కు వినతిపత్రం అందజేత

బూర్గంపహాడ్ జనవరి 19 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక పుష్కర వనం ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని వినతి పత్రాన్ని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు అందజేశారు.మండలానికి కోతవేటు దూరంలో ఉన్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న స్వామివారిని దర్శించుకోవడానికి ఇతర జిల్లాల నుండి కాకుండా ఇతర రాష్ట్ర నుండి భక్తులు అధికంగా వస్తుంటారు వచ్చే భక్తులు బూర్గంపహాడ్ మండలం సారపాక మీదుగా ప్రయాణం సాగిస్తుంటారు. ఈ క్రమంలో భద్రాచలంలో వసతి సదుపాయం దొరకక భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భద్రాచలం చుట్టూ ఉన్న ప్రాంతం పోలవరం ముంపు కారణంగా ఆంధ్రలో కలవడంతో భద్రాచలం అభివృద్ధికి ఆటంకంగా మారింది దాని దృష్ట్యా భద్రాచలం వెళ్లే మార్గమధ్యంలో సారపాక మణుగూరు క్రాస్ రోడ్ మధ్య గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అప్పటి ప్రభుత్వం పుష్కర వనం ఏర్పాటు చేసింది. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి కాటేజీల నిర్మించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని భక్తులు కు ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదకరంగా కాలుష్య రహిత వాతావరణంలో విశ్రాంతి పొందేందుకు సౌకర్యవంతంగా ఉంటుంది కాబట్టి సారపాక పుష్కర వనం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంతో మాట్లాడి నిధులు సమకూర్చి ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి



చేయాలని బూర్గంపహాడ్ మండలం ప్రజల తరఫున తమరిని కోరుతున్నట్టు వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో పోతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బట్ట వెంకన్న, దామోదర్ రెడ్డి, మర్రి సాంబ రెడ్డి, రాములు, గోనె రేణుక, బాదం మణికంఠ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో విస్తృతంగా సభ్యత్వ నమోదు

**నల్లగొండ టౌన్,జనవరి19,జనం సాక్షి**

జిల్లాలో టిడిపి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో విస్తృతంగా సభ్యత్వ నమోదు జరుగుతోందని ఆ పార్టీ నాయకులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు.ఆదివారం పట్టణ టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే కోదాడ నియోజకవర్గం ముందంజలో ఉందని,నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 50వేల సభ్యత్వాలను చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా, ఇప్పటివరకు 22 వేల సభ్యత్వాలు పూర్తయ్యాయని, జనవరి నెలాఖరు వరకు సభ్యత్వ నమోదు గడువు ఉందని, అప్పటిలోపు నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు.రేషన్ కార్డులను సైతం ధనవంతులకు ఇవ్వకుండా పేదవారికి మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తగిన గడువు ఇవ్వాలని భావించి ఆరు గ్యారెంటీ ల విషయంలో స్పందించడం లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే టిడిపి తప్పక స్పందిస్తుందని చెప్పారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు గుండు వెంకటేశ్వర్లు, కూరెల్ల విజయకుమార్,తేలు రవి, కొండేటి దయాకర్ తదితరులు ఉన్నారు.



# 1995-96 పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

పెన్ పహాడ్, జనవరి 19 (జనం సాక్షి) :
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళన కార్యక్రమంను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు పూర్వ విద్యార్థులు చిన్ననాటి స్నేహితుల జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సంతోషం తో జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఒగ్గు సోమన్న, నంబి సతీష్,కట్టొజు హరీష్, ఎం వెంకటరెడ్డి, మద్దిమడుగు నరేందర్, ఒగ్గు రవికుమార్ పల్లపంగు విజయ్,భూక్య పద్మ, గుర్రం వెంకటరెడ్డి , డి లింగయ్య , యం.నాగ శంకర్ ,శ్రీనివాస్, సత్యం,మాధురి,వీరమ్మ, కలమ్మ , విజయలక్ష్మి, నాగరాణి పద్మ,,కృష్ణవేణి, వెంకట్ రెడ్డి, రమేష్, భాస్కర్,,తదితరులు ,పాల్గొన్నారు.

# వార్డులోనే సంక్షేమ పథకాల దరఖాస్తుల స్వీకరణ

## మున్సిపల్ కమీషనర్ ఎన్.వేంకటేశ్వర నాయక్

**భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (జనం సాక్షి):**



మున్సిపాలిటీ పరిధిలో 4 సంక్షేమ పథకాల సంబంధించిన దరఖాస్తులు వార్డు సభల ద్వారా ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి స్వీకరించబడతాయని ఆదివారం నాడు మున్సిపల్ కమీషనర్ ఎన్.వేంకటేశ్వర నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పత్యేక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ రేషన్ కార్డులు సంబంధించిన దరఖాస్తులు ఈ నెల 21వ తేదీన 5వ వార్డులో కమ్యూనిటీ హాల్ మహమ్మాయమ్మ నగర్, 6 వ వార్డులో కమ్యూనిటీ హాల్ పద్మనగర్, 10వ వార్డులో వినోభా మందిరం గాంధీనగర్, 22వ తేదీన 4వ వార్డులో అంబేద్కర్ యువజన సంఘం ఇందిరానగర్, 7వవార్డులో నాగార్జున బ్యాంకు దగ్గర సాయినగర్, 11వ వార్డులో ప్రగతి యువజన సంఘం ప్రగతి నగర్, 23వ తేదీన 3వ వార్డులో వార్డ్ ఆఫీస్, రేవణపల్లి, 8వ వార్డులో ప్రైమరీ స్కూల్, సీతవానిగూడెం, 12 వార్డులో కమ్యూనిటీ హాల్ భావనరుషిపేట 24వ తేదీన 1వ వార్డులో కమ్యూనిటీ హాల్ ముక్తాపూర్, 2వ వార్డులో వార్డ్ ఆఫీస్ ముక్తాపూర్, 9వ వార్డులో కేవీటీ స్పోర్ట్స్ క్లబ్ ప్రకాష్ నగర్, 13వ వార్డులో డై హౌస్ లక్ష్మణ నగర్ లలో వార్డు సభల ద్వారా స్వీకరించబడతాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఏపూర్ జట్టు

**చిట్యాల జనవరి 19 (జనంసాక్షి)**



గుండ్రాంపల్లి గ్రామంలో జరిగినటువంటి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఏపూర్ గ్రామ జట్టు విజేతగా నిలవడం జరిగింది.ఈ సందర్భంగా ఏపూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ లింగాస్వామి గెలిచిన జట్టుకు కప్పు అందజేసీ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గుమ్మీ నరేష్ రెడ్డి, ఆరూరి పరమేష్, బండ శివ, సామా నరేష్ రెడ్డి, గోపగోని శివ, బండ శంకర్, బియ్యపు మహేష్, విజయ్, భరత్ లు పాల్గోన్నారు.

# వాటర్ ప్లాంట్ ను నిర్మించడం అభినందనీయం బీ పటేల్

పెన్ పహాడ్, జనవరి 19 (జనం సాక్షి) బీ మండల పరిధిలోని మాచారం ఆవాసం గ్రామం గుడిబండ తండాలో అనిరెడ్డి గూడెం కు చెందిన ముదిరెడ్డి గవాస్కర్ రెడ్డి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు ముదిరె డ్డీ రంగారెడ్డి, లలితమ్మ ,సోదరుడు రాజేష్ రెడ్డి లు ఆరు లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ, సేవే పరమార్ధంగా తండా ప్రజలకు తాగునీటి కోసం తన సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ ను నిర్మించడం అభినందనీయమన్నారు.ప్రజాపాలన ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు పరిచిందని అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్ , 200 యూనిట్ల ఉచిత కరెంటు , ఒకే దఫా రైతులకు రెండు లక్షల రుణమాఫీ, చేసిందన్నారు. అదేవిధంగా ప్రతి పేదవారికి ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేటర్ వైద్యం అందించేందుకు పది లక్షల రూపాయలు అందిస్తుందన్నారు. అలాగే రేపు 26 తారీకు నుండి ప్రతి పేదవారికి ఉచిత రేషన్ కార్డు, ప్రతి గ్రామంలో ఇళ్లులేని పేదవారికి డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తుందని,అలాగే భూములేని పేదలకు సంవత్సరానికి 12,000 వేల రూపాయలు అందిస్తుందన్నారు.అదేవిధంగా ఎస్ ఆర్ ఎస్ పి కాల్వ ద్వారా చివరి భూములకు నీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి, షఫీ ఉల్లా, శ్రీరాములు అఖిల్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి నరేందర్ రెడ్డి రవీందర్ సురేందర్ రెడ్డి, వెంకన్న తదితరు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులు గంగలోకి..

# 11లక్షల దరఖాస్తులు ఏవి?



**పేదోడికి దక్కని రేషన్ కార్డు..**

**అన్ని పథకాలు దానితోనే ముడి**

**పదేళ్ల నుంచి ఎదురుచూసిన**

**పేదవాడికి నిరాశ మిగిలే**

**ప్రజలను ఆఫీసులో చుట్టూ**

**తిప్పడమేనా ప్రజా పాలన**

**పేదోడి ఆశతో ఆడుకుంటున్న**

**ప్రజా ప్రభుత్వం**

**ప్రజా ప్రభుత్వం పై సర్వత్రా విమర్శలు..**

**తెరపైకిమళ్ళీ కొత్త దరఖాస్తులు..**

**మర్రిగూడ, జనవరి 19,( జనంసాక్షి)**

ప్రజా పాలన దరఖాస్తులు గంగలోకి...ప్రజా పాలనలో రేషన్ కార్డు కోసం 11 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు అంచనా, అవి పరిశీలించకుండా ప్రజా ప్రభుత్వం వాటిని పక్కకు పెట్టడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తుంది,కులగణన సర్వే చేసెటప్పుడు ఇది ఆప్షనల్, బలవంతం లేదు ఇష్టం ఉన్న వారు మాత్రమే పాల్గొనవచ్చు అన్నారు. ఇప్పుడు మాత్రం దాన్ని బేస్ చేసుకొని అర్హులకు రేషన్ కార్డు ఇవ్వడంపై ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. రేషన్ కార్డుల ఎంపిక గ్రామాల్లో జరగాలన్నారు. కానీ కులగణన సర్వేను బేస్ చేసుకొని, ఆ లిస్టును మాత్రమే ప్రింట్ తీసి పంపడమేంటని అర్హులైన వారికి రేషన్ కార్డులు రాకుండా కోతలు పెడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, పదేళ్ల నుంచి రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న పేద మధ్యతరగతి కుటుంబాల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది,పేదలకు సంక్షేమ పథకాలు ఎలా అందించాలనే దాని కంటే కోతలు ఎలా పెట్టాలనే విషయంపైన ప్రభుత్వం దృష్టి పెట్టిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, పథకాల పేరుతో పేదోడి ఆశను ఆసరాగా తీసుకుని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పేద ప్రజలను తిప్పుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వాన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డును తప్పనిసరి చేయడంతో నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదు, గత ప్రభుత్వం పదేళ్ల నుండి రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో సంఖ్య మరింతగా పెరిగింది, సర్వత్ర విమర్శలు రావడంతో ప్రజా ప్రభుత్వం గ్రామ సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోండి అనడం కోసం మెరుపు.